క్లుప్తంగా

సాయిచంద్ మృతి తీరని లోటు

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సాయిచంద్ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి

ఎల్‌బీనగర్: తెలంగాణ ఉద్యమ గాయకుడు, ప్రజా కవి, కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతి రాష్ట్రానికి తీరని లోటు అని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన బీఎన్ రెడ్డి డివిజన్ గుర్రంగూడలోని సాయిచంద్ నివాసానికి వెళ్లి సాయిచంద్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు పరాభవం తథ్యం

హస్తినాపురం: మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రానున్న సాధారణ ఎన్నికలలో ప్రజలు ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పి.నరేశ్‌యాదవ్‌తో కలిసి మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని రంగారెడ్డి గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు మాధవరెడ్డి, జీవన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, అరుణసింగ్, శిరీష, శేఖర్‌గౌడ్, రాజవర్ధన్, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణ భగవద్గీత పారాయణం

సైదాబాద్: ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఐఎస్‌సదన్ డివిజన్ కృష్ణానగర్‌లోని కారుణ్య సింధు ఆశ్రమంలో గురువారం పూర్ణ భగవద్గీత పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆశ్రమంలో విష్ణు సహస్ర నామ పారాయణ సేవా సత్సంగ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పారాయణ కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 110 మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి మహాప్రసాదాన్ని నివేదించారు. కార్యక్రమంలో విజయ ప్రతాప్ మహారాజ్, ఆశ్రమం అధ్యక్షుడు కడారి సత్యమూర్తి, కార్యదర్శి పుప్పాల వెంకటేశ్వరరావు, రాజపేట సత్యనారాయణ, సమితి అధ్యక్షుడు వలిశెట్టి లక్ష్మీశేఖర్, మల్లిఖార్జున్, మణి, శారద, స్వరూప, శ్రీలత, లక్ష్మీదయాకర్‌రెడ్డి, హేమలత పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శ



మన్సూరాబాద్: అనారోగ్యంతో బాధపడుతూ ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్‌లోని ఐసీయూలో చికిత్స పొందుతున్న తన మేనకోడలు భర్త మాధవరెడ్డిని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి వెంట బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

సాయినగర్ గుడిసెవాసుల సమస్యలను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

నాగోలు: సాయినగర్ గుడిసెవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ గుడిసెల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా గుడిసెవాసులు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చందు నాయకత్వంలో సుధీర్‌రెడ్డికి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పైమీద, సతీష్ యాదవ్, యాదగిరి, స్థానిక నాయకులు యాఖూబ్‌పాషా, యాదగిరి, రాములు, శ్రీనివాస్, పద్మ, రాయుడు, రాముల, ప్రమీల, ఆండాళు, నాని, సేవియా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

చంపాపేట: బీఎన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఎస్‌కేడీ నగర్ కాలనీలో పార్కును గురువారం ఆయన పరిశీలించారు. ఎస్‌కేడీ నగర్ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీలో పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, కృష్ణారావు, శ్రీనివాసరావు, శ్రీధర్‌రావు, డివిజన్ బీజేపీ చేనేత మోర్చా కన్వీనర్ రఘునాథ్, ప్రతినిధులు మల్లువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్

- మసీదులు, ఈద్గాల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట్ జోన్ పరిధిలో బక్రీదు పర్వదినాన్ని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, మలక్‌పేట్, అక్బర్‌బాగ్, ఆర్‌కేపురం, ముసారంబాగ్, ఓల్డ్‌మలక్‌పేట్, చాదర్‌ఘాట్, సైదాబాద్, ఐఎస్‌సదన్ తదితర ప్రాంతాల్లోని మసీదులలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు పరస్పరం 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

పేదలకు సాయం చేయడంలో ముందుండాలి...

ఈద్గాలు, మసీదులలో ఎమ్మెల్యేలు అహ్మదబిన్ బలాల, సయ్యద్‌అహ్మద్‌పాషాఖాద్రీలు, కార్పొరేటర్‌లు, వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద ముస్లింలకు సహాయ సహకారాలు అందించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని పిలుపునిచ్చారు.

సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్‌ల పరిధిలో..

సైదాబాద్: సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్‌ల పరిధిలో బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. గురువారం సైదాబాద్‌లో ప్రతేక నమాజ్‌కు హాజరైన మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలను సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ రూపేష్, సైదాబాద్ ఎస్‌హెచ్‌ఓ ఏసీపీ సుబ్బిరామిరెడ్డి, మలకపేట బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదన్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు.



సరూర్‌నగర్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఉజాలేషాహ ఈద్గాలో ఎమ్మెల్యే బలాల..

మలక్‌పేట: బక్రీద్ సందర్భంగా అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని ఉజాలే షాహ ఈద్గాలో ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్(నమాజ్ ఈద్-ఉల్ అదా) ప్రార్థనలు చేశారు. అనంతరం అధికారులు,మజ్లిస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో...

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్ వద్ద మసీదులో వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



హోంమంత్రి మహమూద్‌అలీకి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులు



ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న ఏసీపీ శ్రీధర్‌రెడ్డి



పోలీసు అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలాలకు శుభాకాంక్షలు తెలిపిన మదన్‌బాబు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



రాచకొండ సీపీ చౌహాన్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు



ఉజాలేషాహ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ మినాజుద్దీన్

వైభవంగా తొలి ఏకాదశి



పూజలు నిర్వహిస్తున్న పండితులు

- భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు
- ప్రత్యేక పూజల్లో భక్తులు

దిల్‌సుఖ్‌నగర్: భక్తులు ఉపవాస దీక్షలతో, భక్తి ప్రపత్తులతో తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం మలక్‌పేట్ జోన్ పరిధిలో ఏకాదశి పర్వదినాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించుకున్నారు. దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, సరూర్‌నగర్, జిల్లెలగూడ, సైదాబాద్, మలక్‌పేట, చాదర్‌ఘాట్, అక్బర్‌బాగ్, మాదన్నపేట తదితర ప్రాంతాలలో ఉదయం నుంచే విచ్చేసిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఉపవాస దీక్షతో భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్‌కేపురంలోని అష్టలక్ష్మీ అమ్మవారు, జిల్లెలగూడ శ్వాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయం, సరూర్‌నగర్ రామాలయం, సైదాబాద్‌లోని రామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేంకటేశ్వర ఆలయంలో...

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట మునిసిపల్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఉమారెడ్డి, ఈఓ మార్తాంజోషి ఆధ్వర్యంలో ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు

మన్సూరాబాద్‌లో...

మన్సూరాబాద్: తొలి ఏకాదశి పూజలు మన్సూరాబాద్‌లోని పలు దేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. వైష్ణవ దేవాలయాలు భక్తుల రద్దీతో నిండిపోయాయి. ఆదిత్యానగర్‌కాలనీలోని లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తుల రద్దీ కొనసాగింది. భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు.



ఆదిత్యానగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



పూజల్లో పాల్గొన్న కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి

అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

వనస్థలిపురం: చిన్నా, పెద్ద తేడాలేకుండా కుటుంబ సభ్యులందరూ వినోదంతో పాటు ఆహ్లాదాన్ని పొందేందుకు దుబాయ్, మలేషియా, సింగపూర్, బాలి వంటి దేశాలలో ఉన్న ఫిష్ అండర్ వాటర్ టన్నెల్, ఫిష్ అక్వేరియం ఎగ్జిబిషన్‌ను వనస్థలిపురం ఆటోనగర్ లారీల అడ్డా వద్ద ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆటోనగర్ లారీ అడ్డా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఆర్ అండర్ వాటర్ టన్నెల్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నూర్‌మహ్మద్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన వందల రకాల చేపలు, వివిధ రకాల ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. రూ. 100తో ఎగ్జిబిషన్‌ను చూసేందుకు అవకాశం కల్పించామని అన్నారు. మూడు నెలలపాటు రోజూ సాయంత్రం 3 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మానాయక్

హస్తినాపురం: మద్యం మాదక ద్రవ్యాల నుంచి మన బాలలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్, భూపేష్‌గుప్తానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారగోని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. భూపేశ్‌గుప్తానగర్ కాలనీలో మద్యం, మాదకద్రవ్యాల నుంచి బాలలను రక్షించుకోవాలని కోరుతూ సీఆర్‌పీఎఫ్ సభ్యులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోపీసింగ్‌నాయక్, అరుణ్, శివకుమార్‌రెడ్డి, భీంలాల్, సందీప్, మదర్స్ కమిటీ ప్రతినిధులు సునిత, విజయ, జ్యోతి, మంజుల, ఎంపీ ఫౌండేషన్ మండల ఇంచార్జి వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, అలివేలు, సువర్ణ, సాయిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థి గృహం అద్భుత దేవాలయం

మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు

దిల్‌సుఖ్‌నగర్: అనాథ విద్యార్థి గృహం ఒక అద్భుత దేవాలయం అని, ఉద్యోగులు, స్టాఫ్ లేకుండా విద్యార్థులే అన్ని రకాల బాధ్యతలు నిర్వహిస్తూ, చదువులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం మంచి పరిణామమని తెలంగాణ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం ఆర్‌కేపురంలోని అనాథ విద్యార్థి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. గృహ విద్యార్థుల కోరిక మేరకు రూ. 2 లక్షల విలువైన పెద్ద ఫ్రిజ్, కుక్కర్లు, మిక్సర్స్, ఒక పెద్ద స్టవ్, నెలకు సరిపడా బియ్యం, పప్పులు, అయిల్ టిన్నులు, షుగర్‌తోపాటు స్కూల్, కళాశాల విద్యార్థులకు బ్యాగులు, షూస్‌లు అందజేశారు. గృహ అధ్యక్షుడు అధ్యక్షుడు మార్గం రాజేష్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, మెడికల్-హెల్త్ జాయింట్ డైరెక్టర్ శశిశ్రీ, డిప్యూటీ డైరెక్టర్ సోమశేఖర్, ఈఎన్‌టీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ విద్యార్థులకు నిత్యావసరాలను అందజేస్తున్న డాక్టర్ శ్రీనివాస్‌రావు

బస్సులను పునః ప్రారంభించాలి

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, ఓల్డ్ రామంతాపూర్, చర్చి కాలనీ, కేసీఆర్‌నగర్ తదితర ప్రాంతాలకు బస్సులను వెంటనే పునరుద్ధరించాలని ఉప్పల్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ నేతలు గురువారం ఆర్టీసీ బస్టాండ్‌లో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనాకు ముందు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి రామంతాపూర్‌లోని అంతర్గత బస్తీలకు ఆర్టీసీ బస్సులు వచ్చేవని, ఆ తర్వాత ఆర్టీసీ అధికారులు వాటిని తిరిగి పునరుద్ధరించలేదని అన్నారు. దీంతో స్థానికులు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన రహదారి బస్టాండ్ వరకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. వారం రోజుల్లో బస్సులను పునరుద్ధరించకపోతే ఉప్పల్ డిపో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని వారు హెచ్చరించారు.

వ్యక్తి అదృశ్యం



తన్నీరు కోటేశ్వరరావు

చైతన్యపురి: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవి సమాచారం మేరకు... ఎన్‌టీఆర్‌నగర్‌లో నివసించే తన్నీరు కోటేశ్వరరావు అనే వ్యక్తి మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతని కోసం పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



రామంతాపూర్: నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ జన్మదినం సందర్భంగా బహుమతులుగా వచ్చిన నోట్‌బుక్స్‌ను గురువారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు రామంతాపూర్‌లోని నెహ్రూనగర్‌లో పేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేతలకు ప్రజా ప్రతినిధులకు సత్కారం చేసి శాలువా పూల దండలకు బదులుగా నోట్‌పుస్తకాలు బహుమతులుగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, ఆలే రమేష్, మధుసూధన్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతుల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

రామంతాపూర్: కుషాయిగూడ నాగారంలో వచ్చేనెల 2వ తేదీన మున్నూరు కాపు విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే విద్యావంతుల సదస్సు పోస్టర్‌ను గురువారం రామంతాపూర్‌లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత స్థానంలో ఉన్న విద్యావంతులు సమాజంలోని పేద విద్యార్థుల చదువులకు సహాయ పడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతినిధులు బండారు వెంకట్‌రావు, సత్యనారాయణ, శివకుమార్, రమేష్, జగదీష్, అంజయ్య పాల్గొన్నారు.

మలక్‌పేటలో 'మేరా బూత్ మజ్‌బూత్' ప్రారంభం

సైదాబాద్: బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు మలక్‌పేట నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం మేరా బూత్ మజ్‌బూత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం సైదాబాద్‌లో మలక్‌పేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో వారం రోజుల పాటు నిర్వహించే మేరాబూత్ కార్యక్రమానికి జాతీయ పార్టీ నుంచి కేరళకు చెందిన ముగ్గురు నాయకులు పరిశీలకులుగా విచ్చేశారని తెలిపారు. మలక్‌పేట నియోజకవర్గంలోని ఆరు డివిజన్‌లలోని అన్ని బూత్‌లను నాయకులు సందర్శిస్తారని ఆయన పేర్కొన్నారు.

మలక్‌పేటలో బీజేపీ విజయం కోసం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ పరిశీలకులు హరికుమార్, సుందరేశన్, మన్‌మోహన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బాలమురళీకృష్ణ జయంతి

నాంపల్లి: పద్మ విభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ 93వ జయంతిని గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళామందిరంలో రాగవర్ధని కల్చరల్ సొసైటీ, హోప్ సంస్థల సంయుక్త నిర్వహణలో ఘనంగా జరిగాయి. డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ ప్రియ శిష్యులు డీవీ మోహన్ కృష్ణ శిష్య బందం చేత బాలమురళి రచించిన గణపతి ప్రార్థనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం పీఎస్‌కే రమాకాంత్ గాత్రం, ఇషిత, మయూఖ్ గాత్ర యుగళంతో గానం చేశారు. ముఖ్యఅతిథులుగా శేషాచారి, రాఘవాచారి, ఆత్మీయఅతిథిగా నేమాని సోమయాజి హాజరయ్యారు. సభానంతరం మోహనకృష్ణ శిష్యురాలు మాళవిక బాలమురళి రచనలతో గాత్ర కచేరి సమర్పించగా వయోలిన్ వీఎస్‌పీ గాయత్రి శివాని, మదంగంపై పెరవలి జయభాస్కర్, ఘటంపై నేమాని సోమయాజులు వాద్య సహకారం అందించారు.



గాత్ర కచేరీని ప్రదర్శిస్తున్న కళాకారులు